### నేపాల్ సంక్షోభం.. తెలంగాణ పౌరుల కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు

హైదరాబాద్,నేపాల్‌లో నెలకొన్న అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది.నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు. అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చు: ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ & లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 091 9643723157.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :170 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 11-09-2025 | పేజీలు:4 వెల: 2.00


## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్...



వాషింగ్టన్,సెప్టెంబర్10: సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు– వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు– తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు– వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ–వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ–లు నిర్వహించారు. ఈ భేటీ– అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు– ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## పదునెక్కుతున్న హైడ్రా కోరలు..ఆక్రమణదారుల్లో గుబులు

హైదరాబాద్,సెప్టెంబర్10: రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా.. హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి




వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

## కవితకు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇస్తే కాంగ్రెస్ లోకి వస్తుందా?

హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. భారత రాష్ట్ర సమితి నుంచి ఇటీవలే సస్పెండ్ చేయబడ్డ మాజీ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే, ఈ చేరిక కేవలం ఒక సాధారణ చేరికగా కాకుండా.. ఆమెకు టీపీసీసీ అధ్యక్ష పదవి దక్కనుందనే ప్రచారం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం ఎంతవరకు వాస్తవం, దీని వెనుక ఉన్న కారణాలు, కాంగ్రెస్ పార్టీ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవచ్చు అనే అంశాలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి.

#### ఊహాగానాలకు కారణాలు

ఈ ప్రచారానికి ప్రధాన కారణాలు కవిత వ్యవహార శైలి.. అలాగే కాంగ్రెస్ పార్టీతో ఆమెకున్న "సౌఖ్యత" అని చెప్పవచ్చు. ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణకు చెందిన న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు పలకడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడం ద్వారా ఆమె కాంగ్రెస్ పట్ల సానుభూతిని ప్రదర్శించారని కొందరు భావిస్తున్నారు. అంతేకాకుండా ఆమె బీజేపీకి వ్యతిరేకంగా బలమైన వైఖరిని తీసుకోవడం కూడా కాంగ్రెస్‌తో ఆమె పొత్తును సులభతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

#### టీపీసీసీ చీఫ్‌గా కవిత: సవాళ్లు

కవితకు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం అంత సులభమైన నిర్ణయం కాదు. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మహేష్ కుమార్ గౌడ్ పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నారు. ఆయన తనదైన శైలిలో పార్టీని నడుపుతూ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో కవితకు అధ్యక్ష పదవి ఇవ్వడం అంటే రేవంత్ రెడ్డిని పక్కన పెట్టడమే. ఇది పార్టీలో అంతర్గత కలహాలకు దారి తీసే అవకాశం ఉంది. కవిత–రేవంత్ మధ్య భిన్నమైన శైలి, ప్రాధాన్యతలు ఉండటం వల్ల వారి కలయిక కష్టమనిపిస్తోంది. అంతేకాకుండా రాహుల్ గాంధీతో కవితకు మంచి సంబంధాలు లేవనే ప్రచారం కూడా ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారవచ్చు. ఒకవేళ ఇది నిజమైతే, ఆమెకు పార్టీలో కీలక



పదవి దక్కే అవకాశాలు మరింత తగ్గుతాయి.

#### షర్మిళ ఉదాహరణ: పోలిక కరెక్టేనా?

కొంతమంది ఆంధ్రప్రదేశ్ లో వై.ఎస్.ఆర్.టీ.పీ అధ్యక్షురాలు షర్మిళను కాంగ్రెస్ లోకి తీసుకొని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించిన ఉదాహరణను ప్రస్తావిస్తున్నారు. కవితకు కూడా అలాంటి అవకాశం ఇవ్వవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ పోలిక సరికాదు. షర్మిళ ఏపీ రాజకీయాల్లో ఇప్పటికే ఒక నాయకురాలు, ఆమెకు ఆమె కుటుంబానికి కాంగ్రెస్‌తో బలమైన బంధం ఉంది. కానీ కవిత పరిస్థితి పూర్తిగా భిన్నం. ఆమె ఒక ప్రాంతీయ పార్టీ నాయకురాలు. అంతేకాకుండా తెలంగాణ కాంగ్రెస్ లో ఇప్పటికే బలమైన నాయకులు ఉన్నారు.మొత్తంగా కవిత టీపీసీసీ అధ్యక్షురాలు అవుతారనే ప్రచారం "సంభావ్యత" కన్నా "ప్రచారం" కోణంలోనే ఎక్కువగా కనిపిస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకోవడం అంటే అనేక అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడమే. అయితే, ఇలాంటి చర్చలు రావడం మాత్రం కవిత రాజకీయ ప్రాధాన్యతను, ఆమె చుట్టూ జరుగుతున్న చర్చలను సూచిస్తుంది. పీసీసీ చీఫ్ పదవి ఇస్తే కవిత కాంగ్రెస్ లో చేరవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ఆమె ఇంకా ఒక ముఖ్యమైన శక్తి అని ఇది రుజువు చేస్తుంది. కవిత కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే మాట నిజమైనా, ఆమెకు పీసీసీ పదవి దక్కుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి.

## క్రాస్ ఓటింగ్‌పై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి.. లిస్ట్‌లో ఎన్ని పార్టీలున్నాయంటే..!



న్యూఢిల్లీ,ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో స్పష్టంగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లుగా ఇండియా కూటమి గుర్తించింది. అనుకున్నదానికంటే జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓట్లు తక్కువ పడ్డాయి.దీంతో ప్రతిపక్ష ఎంపీలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లుగా హస్తం పార్టీ గుర్తించింది. ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా.. సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఇక 15 ఓట్లు మాత్రం చెల్లనివిగా పరిగణించబడ్డాయి. దాదాపు 152 ఓట్ల తేడాతో సుదర్శన్‌రెడ్డిని రాధాకృష్ణన్ ఓడించారు. దీంతో 15వ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు.ఇక ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఇక ఇండియా కూటమికి చెందిన 315 మంది ఎంపీలు పోలింగ్‌లో పాల్గొన్నారు. కానీ 300 ఓట్లు మాత్రమే సుదర్శన్‌రెడ్డికి పడ్డాయి. మిగతా 15 ఓట్లు చెల్లనవిగా అయిపోయాయి. దీంతో ఉద్దేశపూర్వకంగా ఇండియా కూటమి ఎంపీలు చేసినట్లుగా అర్థమవుతోంది.చెల్లని ఓట్లను గుర్తించేందుకు ప్రత్యేక సమావేశం పెట్టాలని హస్తం పార్టీ ఆలోచిస్తోంది. ఈ క్రాస్ ఓటింగ్‌లో డీఎంకే ఎంపీలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణన్ తమిళనాడు వాసి కాబట్టి.. ఆయనకు వేసినట్లుగా తెలుస్తోంది. అలాగే శివసేన (యూబీటీ) ఎంపీలు కూడా ఎన్డీఏ అభ్యర్థికే వేసినట్లు సమాచారం. ప్రస్తుతం రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకే వేసినట్లు గుర్తించారు. మహారాష్ట్ర నుంచి ఏడు ఓట్లు క్రాసింగ్ జరిగింది. శివసేన (యూబీటీ) నుంచి మూడు, కాంగ్రెస్ నుంచి నాలుగు, ఆప్, ఆర్జేడీ నుంచి కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్లుగా ప్రాథమికంగా కనిపెట్టింది. త్వరలోనే కాంగ్రెస్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

## తులం బంగారం కాదు.. తులం ఇనుము కూడా ఇవ్వరు

హైదరాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ నేత కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయని, కానీ తమకు అండగా నిలిచిన మాగంటి కుటుంబానికి అండగా నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే ఉప ఎన్నికలను ప్రతి కార్యకర్త తన సొంత పోరాటంగా భావించి పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.కాంగ్రెస్ నాయకులు 'హైడ్రా' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆ డబ్బులతో జూబ్లీహిల్స్‌లో ఓట్లు కొనాలని చూస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా, కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లను రాయించారని, వాటిని తొలగించే బాధ్యతను బీఆర్ఎస్ నాయకులు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ చివరి వారంలో గానీ, నవంబర్ మొదటి వారంలో గానీ ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, బీహార్‌తో పాటు ఈ ఎన్నికలు రాబోతున్నాయని చెప్పారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు జిల్లాల్లో ప్రజలు మోసపోయారని, కానీ హైదరాబాద్ ప్రజలు మాత్రం వారిని నమ్మలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తులం బంగారం ఇచ్చేవాళ్ళు కాదు, మెడలో పుస్తెలను గుంజుకెళ్లే వాళ్ళు అంటూ తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు కదా, తులం ఇనుము కూడా ఇవ్వడని ఎద్దేవా చేశారు. బతుకమ్మ, దసరా పండుగల ముందు ప్రజల వద్దకు వెళ్లి వారి



అవసరాలు తీర్చాలని కార్యకర్తలకు సూచించారు.గతంలో మైనారిటీ నాయకుడైన అజారుద్దీన్‌కు సీటు ఇచ్చి, ఇప్పుడు ఆయనకు టికెట్ ఇవ్వకుండా బాగా డబ్బులు ఉన్నవారికి ఇస్తున్నారని కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మైనారిటీలకు టికెట్ ఇవ్వనప్పుడు వారు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్ళు ఓటుకు పైసలు ఇస్తే తీసుకోవాలని, కానీ ఓటు మాత్రం తమకే వేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు జూబ్లీహిల్స్ రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## సీఎం ఏదైనా బావిలో దూకి చావాలి.. చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్



తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (వైఎస్ జగన్) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ ఉంది. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా..? అంటూ ప్రశ్నించారు. గత ఏడాదిగా ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం. ఉల్లి, టమాటా, చీని రైతుల పరిస్థితి దారుణంగా కనిపించింది. తమ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడూ రోడ్డెక్కలేదని జగన్ చెప్పారు.

#### ప్రజల పాలన కోసమా.. దోపిడీదారుల కోసమా..?

'ఏపీలో రైతులకు మందులు అందలేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేశాం. ప్రభుత్వం ఉందా..? లేదా..? అనే సందేహం కలుగుతోంది. దోచుకో, పంచుకో, తినుకో అన్నవిధంగా ప్రభుత్వ తీరు ఉంది. ప్రభుత్వం కనీస బాధ్యత కూడా నిర్వర్తించడం లేదు. లాండ్ ఆర్డర్ మెయింటేన్ చెయ్యట్లేదు. ప్రజల గొంతు విప్పే పరిస్థితి లేదు. రెడ్ బుక్ అంటూ ప్రజల గొంతు నొక్కుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ లేవు. ఏపీ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. ప్రజలకు అందాల్సిన విద్య, వైద్యం, వ్యవసాయం.. ప్రైవేట్ వ్యక్తులు దోపిడీకి గురవుతున్నారు. కూటమి ప్రజల పాలన కోసమా.. లేక దోపిడీదారుల కోసమా..?' అని జగన్ ప్రశ్నించారు.

#### కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు

'ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తున్నాయి. రైతుల కోసం పోరాడితే అర్ధరాత్రి నోటీసులు ఇచ్చారు. రైతుల కోసం పోరాటం చేయడం తప్పా..? రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మీరు మందుల స్కామ్ చేయకపోతే ఈ పరిస్థితి వచ్చేదా..? రెండు నెలలుగా రైతులు అవస్థలు పడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోంది. ఇంత అధ్వానమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

#### రైతుల రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..?

మా ప్రభుత్వ హయాంలో ఎన్నడూ రైతులు రోడ్డెక్కలేదు. అప్పుడు లేని రైతు కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి. రైతుల రోడ్డెక్కే పరిస్థితి ఎందుకొచ్చింది..? మీరు మందులను అందించి ఉంటే, ఈ పరిస్థితి ఉండేదే కాదు. మేం రైతులకు మంచి చేయాలనుకున్నాం. అందుకే రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూశాం. ఆర్బీకేలను గాలికొదిలేశారు. ఈ క్రాప్, పీఏసీలను నిర్వీర్యం చేశారు. పంట నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. రైతులకు సున్నా వడ్డీ పథకం ఆపేశారు. మందులను టీడీపీ నేతలే పక్కదారి పట్టించారు. సరఫరా కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముతున్నారు.

#### అవినీతికి పరాకాష్ట

'సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పప్పులు, బెల్లాలకు అమ్మేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం.. లెక్కలేనితనం, అవినీతికి పరాకాష్ట. ప్రభుత్వ కళాశాలలు, ఆస్పత్రులు ప్రభుత్వ బాధ్యత. మేము ఐదేళ్లలోనే ప్రతీ జిల్లాకూ ప్రభుత్వ ఓ ఆసుపత్రి తీసుకొచ్చాం. 2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా.. ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కట్టలేదు. సీఎం చంద్రబాబు ఏదైనా బావిలో దూకి చావాలి' అంటూ జగన్ ధ్వజమెత్తారు.

### వనపర్తిలో డెంగ్యూతో ఎనిమిదేళ్ల బాలిక మృతి

జనగామ: జనగామ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. డెంగ్యూతో(డెంగ్యూ) ఎనిమిదేళ్ల బాలిక మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే..కొడి ఉపేందర్–అనిత కూతురు సంహితకు జ్వరం రాగా చికిత్స నిమిత్తం జనగామకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షలు చేసి టైఫాయిడ్ జ్వరమని నిర్ధారించి మందులు రాసి ఇంటికి పంపించారు.అయితే గత మూడు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో

## రగులుతున్న హిమాలయ దేశం.. నేపాల్ సరిహద్దుల్లో భారత్ హై అలర్ట్



న్యూఢిల్లీ,జన్ జడ్ నిరసనలతో హిమాలయ దేశం నేపాల్ రగిలిపోతోంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై ప్రజాగ్రహం కట్టలుతెంచుకుంది. సామాజిక మాధ్యమాలపై నిషేధం, అవినీతికి వ్యతిరేకంగా జన్–జడ్ నిరసనకారులు రెండు రోజులుగా దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రంగంలోకి దిగిన సైన్యం.. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో నేపాల్‌లో చెలరేగుతున్న జన్–జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది.నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోర్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమతించడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలోని పానిటాంకి సరిహద్దు పట్టణంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిచిపోయింది. దీంతో వస్తువులు సరఫరా చేసే ట్రక్కులు బార్డర్ వద్ద చిక్కుకుపోయాయి.

## సంపాదకీయం

గురువారం 11-09-2025

# రాజీయే రాజమార్గం

దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో రోజూ పెద్దసంఖ్యలో కేసులు దాఖలవుతున్నాయి. కానీ, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైనంత మంది న్యాయమూర్తులు లేరు. దీంతోపాటు ఇతరేతర కారణాల వల్ల కూడా దేశంలో న్యాయ వితరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం, సుప్రీంకోర్టు దృష్టి సారించాయి. జులై 1 నుంచి సెప్టెంబరు చివరి వరకు అన్ని కోర్టుల్లోనూ మధ్యవర్తిత్వ డ్రైవ్‌ను నిర్వహించి, వీలైనన్ని కేసులను పరిష్కరించాలని నిర్ణయించాయి. ఇది విజయవంతమైతే, లక్షలాది మంది న్యాయార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ప్రకారం- దేశవ్యాప్తంగా సివిల్, క్రిమినల్ వివాదాలకు సంబంధించి కిందిస్థాయి కోర్టుల్లో సుమారు 4.78 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టుల్లో 63.80లక్షల దావాలు, సుప్రీంకోర్టులో 88వేల వ్యాజ్యాలు పరిష్కారం కావాల్సి ఉంది. అయితే, మొన్న జులై 1 నాటికి దేశంలోని 25 హైకోర్టుల్లో ఉండాల్సిన 1122 మంది జడ్జీలకుగాను 751 మందే ఉన్నారని కేంద్ర న్యాయశాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కన హైకోర్టుల్లోని పెండింగ్ వ్యాజ్యాల గుట్టలు కరగాలంటే ఒక్కో న్యాయమూర్తి 8,426 కేసుల విచారణ బాధ్యతను చూడాలన్న మాట. సుప్రీంకోర్టులో న్యాయమూర్తులంతా కలిసి సుమారు 88వేల కేసుల్ని వినాల్సి ఉంటుంది. అంటే, ఒక్కొక్కరు 2672 కేసులను విచారించాలి. సర్వోన్నత న్యాయస్థానం వెలువరించే తీర్పులు దేశ చట్టాలను మారుస్తాయి. అన్ని కోర్టులకూ మార్గదర్శకాలవుతాయి. కాబట్టి, హైకోర్టులతో పోలిస్తే పనిభారం తక్కువే అనిపించినా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కేసులపై వెచ్చించాల్సిన సమయం, సాగించాల్సిన మేధోమథనం వెలకట్టలేనిది. ఆ ప్రకారం చూస్తే, ఒక్కో న్యాయమూర్తి అన్నేసి కేసులను పరిశీలించడం సాధారణ విషయమేమీ కాదు. ఇక జిల్లా, ఆ కిందిస్థాయి కోర్టుల విషయానికి వస్తే... ఒక్కో జడ్జీ దాదాపు రెండున్నర వేల కేసుల్లో విచారణ చేపట్టి, తీర్పులు ఇవ్వాల్సి ఉంది. ఆయా కోర్టుల్లో గత డిసెంబరు నాటికి 25,741 మంది జడ్జీలు ఉండాల్సి ఉంటే, 20,479 మందే పని చేస్తున్నారు.

ముమ్మర ప్రయత్నాలు...

ఓవైపు మేటవేస్తున్న కేసులు, మరోవైపు న్యాయమూర్తులూ సిబ్బంది కొరత వేధిస్తుండటాన్ని నిశితంగా పరిశీలించిన ప్రభుత్వం- ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వివాదాలను పరిష్కరించాలని భావిస్తోంది. తదనుగుణంగా చట్ట సవరణలనూ కొత్త శాసనాలను తీసుకొస్తోంది. ఇందులో భాగంగానే 1999లో సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్-89కి సవరణ చేపట్టింది. అది 2002 జులై నుంచి అమల్లోకి రావడంతో కోర్టుల్లోని అపరిష్కృత కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు కలిగింది. అదేవిధంగా 1996లో వచ్చిన ఆర్బిట్రేషన్ చట్టం, ఆ తరవాత దానికి చేపట్టిన సవరణలు సంస్థాగత ప్రైవేటు మధ్యవర్తిత్వ, ఆర్బిట్రేషన్ కేంద్రాల స్థాపనకు దారితీశాయి. సెప్టెంబర్ 2023 నాటి మధ్యవర్తిత్వ చట్టం ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాల రూపురేఖలనే మార్చేసింది. కానీ ఈ చట్టం అమలు, నోటిఫికేషన్‌లలో జాప్యం వల్ల అనుకున్న ఫలితాలు రాలేదు. పెరుగుతున్న కేసుల భారాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు, దాని ఆధ్వర్యంలోని మధ్యవర్తిత్వ ప్రాజెక్టు కమిటీ, జాతీయ న్యాయసేవా ప్రాధికార సంస్థలు సంయుక్తంగా మొన్న జులై నుంచి దేశవ్యాప్తంగా 90రోజుల పాటు మధ్యవర్తిత్వ డ్రైవ్‌ను చేపట్టాయి. ఇందుకు 'మీడియేషన్ ఫర్ ది నేషన్' పేరిట జూన్ 26న ఆదేశాలు వెలువడ్డాయి. వాటి ప్రకారం శనివారాలు, ఆదివారాలు, పండుగలు, సెలవులని చూడకుండా తాలూకా స్థాయి నుంచి 'సుప్రీం' వరకు అన్ని న్యాయస్థానాల్లోనూ వీలైనన్ని కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎలాంటి కేసులను పరిష్కరిస్తారు?

మధ్యవర్తిత్వ డ్రైవ్‌లో భాగంగా వైవాహిక, కుటుంబ తగాదాలు, గృహహింస కేసులు, రోడ్డు ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ దావాలు, వాణిజ్య వివాదాలు, ఆస్తి, ఉద్యోగ సంబంధమైన తగాదాలను పరిష్కరించుకోవచ్చు. అంతేకాదు, వినియోగదారుల వివాదాలు, రుణ వసూళ్లు, భూమి-ఇల్లు పంపకాలు, వ్యాపారాలు వేరుపడటం, భూసేకరణ, భూఆక్రమణ, ఇల్లు ఆక్రమణ వంటి పెండింగులో ఉన్న ఇతర ఏ సివిల్ కేసునైనా పరిష్కరించుకోవచ్చు. చిన్నాచితకా క్రిమినల్ కేసులను సైతం మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించు కోవడానికి ఈ డ్రైవ్ వీలు కల్పిస్తుంది. కోర్టులు, రాష్ట్రాల న్యాయసేవా ప్రాధికార సంస్థలు శిక్షణ పొందిన మధ్యవర్తుల ద్వారా కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి న్యాయవ్యవస్థపై పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించాలని ఈ ఆదేశాలు స్పష్టంగానే చెబుతున్నాయి.

సమస్యలూ ఉన్నాయి!

పెండింగ్ కేసులను యుద్ధ ప్రాతిపదికన తగ్గించడానికి న్యాయవ్యవస్థ కంకణబద్ధమై ఉన్నా- ప్రభుత్వ చర్యలు అందుకు పూర్తిగా అనుకూలించడం లేదు. 2021నాటి చట్టసవరణ ద్వారా ప్రతిపాదించిన 'ఆర్బిట్రేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' ఇంకా ఏర్పాటు కాలేదు. పనీ ప్రారంభించలేదు. అయినాసరే రెండేళ్లుగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి! అలాగే 2023 సెప్టెంబరులో చేసిన మధ్యవర్తిత్వ చట్టం ఇంకా నోటిఫై కాలేదు, మధ్యవర్తిత్వ కౌన్సిల్ ఏర్పడనూ లేదు. ఈ రెండు కౌన్సిళ్లూ అమలైతే ప్రైవేటు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార కేంద్రాల పని ఇంకా సులభతరమవుతుంది. రాజీమార్గంలో వివాదాల పరిష్కారానికి వెసులుబాటు కల్పిస్తున్న తాజా ఆదేశాల్లో- ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చన్న ప్రస్తావనేదీ లేదు. దేశవ్యాప్తంగా అన్ని చోట్లా విశ్వవిద్యాలయాలు, న్యాయ కళాశాలల్లో శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారు. వారిని కూడా ఈ డ్రైవ్‌లో భాగస్వాములను చేయవచ్చా అనేదీ సదరు ఆదేశాల్లో పేర్కొనలేదు. అయినప్పటికీ, హైకోర్టులూ రాష్ట్రాల న్యాయసేవా ప్రాధికార సంస్థలూ కలిసి సమర్థంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు మధ్యవర్తుల ద్వారా వ్యాజ్యాలను సత్వరమే పరిష్కరిస్తే- రాజీయే రాజమార్గమన్న మాట కక్షిదారులకు అర్థమవుతుందేమో!

# రేవంత్ అందరివాడు.. జనం మెచ్చిన నేత.. ప్రజల హనుమంతు..



హైదరాబాద్,హంగు లేదు. ఆర్భాటం లేదు. అధికార దర్పం లేదు. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన సీఎం చాలా సింప్లిసిటీతో బాధితులందరికీ దగ్గరికీ వెళ్లారు. చీఫ్ మినిస్టర్ అని కాకుండా కామన్ మ్యాన్ లా అందరినీ పలకరించారు. చుట్టూ పోలీసులు, బారికేడ్లు లేనే లేవు. అడ్డుగోడలన్నీ తొలగించేశారు. నాయకులు, అధికారుల మధ్య ఆయన ఇరుక్కుపోలేదు. నేరుగా ప్రజల మధ్యకు వెళ్లిపోయారు. బాధితులను తన వద్దకు పిలుపించుకోలేదు. ఆయనే బాధితుల వద్దకు వెళ్లిపోయారు. ఇదీ సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి పర్యనటలో కనిపించిన సీన్లు.

అధికారుల రిపోర్ట్ పై ఆధారపడకుండా గ్రౌండ్‌కు

ఏసీ రూముల్లో కూర్చుకుని అధికారుల నుంచి రిపోర్టులు తెప్పించుకుని.. అక్కడే రివ్యూలు చేసి సహాయం చేయండని చెప్పేయొచ్చు. కానీ సీఎం రేవంత్ రెడ్డి తీరే వేరు. అధికారుల రిపోర్టులపై ఆధారపడలేదు. వరదలతో ఇబ్బంది పడ్డ కామారెడ్డి ప్రజలు, రైతుల దగ్గరికి నేరుగా వచ్చారు. కష్టనష్టాలు అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ బస్సు చూశారా.. పేరు ప్రజా సంక్షేమ రథం. ఇది కూడా చాలా సింపుల్ బస్సే. పెద్దగా అధికార దర్పాలు ప్రదర్శించేది లేదు. ఇందులోనే కామారెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలకు తిరిగారు. సాధారణంగా ముఖ్యమంత్రి స్థాయి పర్యటనలు అంటే భారీ సెక్యూరిటీ, కాన్వాయ్, పోలీసులు, అధికారుల హడావుడి ఇలా చాలానే ఉంటాయ్. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కామారెడ్డిలో మామూలు బస్సులో ప్రయాణించి, అధికారుల రిపోర్టులపై ఆధారపడకుండా స్వయంగా బాధితులతో మాట్లాడారు. ఇది ఆయన్ను పీపుల్స్ సీఎంగా మరో మెట్టు ఎక్కించింది. ఎందుకంటే ఆయన అధికార హోదాను దూరం పెట్టి, ప్రజల కష్టాలను దగ్గరగా చూసే ప్రయత్నం చేశారు.

సీఎం స్వయంగా కాలనీలోకి రావడంతో సంతృప్తి

సీఎం రేవంత్ తన పర్యటనను తాడ్వాయి మండలం ఎర్రపహాడ్‌లో ప్రారంభించి, లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించారు. బుడిగిడ గ్రామంలో పంట నష్టాన్ని స్వయంగా చూశారు. పొలాల్లోకి వెళ్లారు. రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కామారెడ్డి టౌన్ లోని జీఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో వరద బాధితులను కలిసి, వారికి ధైర్యం చెప్పారు. జీఆర్? కాలనీలో నీట మునిగిన ఇండ్లను చూశారు. దివ్యాంగురాలు రమ్యతో మాట్లాడారు. జీఆర్ ?కాలనీ, కౌండిన్య, ద్వారకనగర్? కాలనీలకు చెందిన పలువురు బాధితులు వరదల్లో తాము పడ్డ కష్టాలను నేరుగా సీఎంకు చెప్పుకునే వీలు కల్పించారు. అధికారిక అడ్డుగోడలను పక్కన పెట్టారు. వరద ముప్పును శాశ్వతంగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి: రేవంత్

వరదల కారణంగా ఇండ్లు కోల్పోయినవారికి కొత్త ఇండ్లు, పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం, మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం, పశుసంపద కోల్పోయినవారికి సహాయం అందిస్తామని సీఎం రేవంత్ స్వయంగా భరోసా ఇవ్వడం చాలా మందికి సంతృప్తినిచ్చింది. ఆ తర్వాత కామారెడ్డి కలెక్టరేట్ లో అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, వరద నష్ట నివేదికలు రెడీ చేయాలని, శాశ్వత పరిష్కారాల కోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతేకాదు సీఎం రేవంత్ స్వయంగా ఓ మాట అన్నారు. కామారెడ్డిని తన సొంత నియోజకవర్గంతో కొడంగల్ సమానంగా చూస్తానని, కొడంగల్‌కు ఎంత సాయం చేస్తానో, కామారెడ్డికి అంతే సాయం చేస్తా అని చెప్పడం కామారెడ్డి వాసులను ఆకట్టుకుంది. ఎందుకంటే ప్రజల సమస్యలను తన సొంత సమస్యగా తీసుకున్నారు.

ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించిన సీఎం

మొన్నటికి మొన్న భద్రాద్రి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు సీఎం రేవంత్ స్వయంగా హాజరయ్యారు. అందరినీ సంతోషపెట్టారు. గృహప్రవేశాలకు స్వయంగా సీఎం హాజరవడంతో లబ్దిదారుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సీన్ చూస్తే చాలు.. లబ్దిదారుల ఇంట్లో కింద కూర్చుని మాటా మంతి చాలా మందిని ఆకట్టుకుంది. ఆగస్ట్ లో సీఎం రేవంత్ అమీర్‌పేట పరిధిలోని బుద్ధనగర్, గంగూభాయి బస్తీల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఆ ఏరియాలు వరదలతో ఇబ్బంది పడ్డాయి. సీఎం వెళ్తారని ఎవరూ ఊహించలేదు. కానీ ఆల్ ఆఫ్ సడెన్ గా వెళ్లారు. స్థానికంగా నివాసం ఉండే ఓ పిల్లాడితో కలిసి గల్లీల్లో తిరిగారు సీఎం. ఏడో తరగతి చదివే జస్వంత్ అనే బాలుడి భుజంపై చేయి వేసి కలిసి తిరిగారు. కాలనీ వాసుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి బాలుడ్ని అడిగి తెలుసుకున్నారు. వరద ఇంట్లోకి రావడంతో తన పుస్తకాలు మొత్తం తడిచిపోయాయని బాలుడు సీఎం దృష్టికి తీసుకెళ్లాడు. సో సీఎం అంటే ఏసీ రూములు, సెక్రటేరియట్ ఇది కాదు అని నిరూపించారు.

గతంలో జనంలో పెద్దగా కనిపించని కేసీఆర్

సింప్లిసిటీ విషయంలో ప్రస్తుత సీఎం రేవంత్ కు, మాజీ సీఎం కేసీఆర్ కు చాలా తేడా ఉంది. అప్పట్లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బయటకు రావడమే చాలా అరుదుగా జరిగేది. ఏదో పెద్ద కార్యక్రమాలు ఉంటే తప్ప బయటకు రాని సందర్భాలు. అయితే ప్రగతి భవన్. లేదంటే ఫాంహౌజ్. ఇక్కడే ఎక్కువగా గడిపిన పరిస్థితి. కొత్త సచివాలయం కట్టే వరకు సెక్రటేరియట్ కే వెళ్లలేదు కేసీఆర్. హైదరాబాద్ కు భారీ వరదలు వచ్చినప్పుడు కూడా కాలు తీసి బయటకు అడుగు వేయలేదు. ఇలాంటి విమర్శలెన్నో ఎదుర్కొన్న పరిస్థితి. ఇదీ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఆప్యాయంగా పలకరించిన సీన్లు. ఇదే సందర్భంలో సోషల్ మీడియాలో చర్చ ఏం జరుగుతోందేంటంటే కేసీఆర్ హయాంలో ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందన్న కంపారిజన్ జరుగుతోంది. తెలంగాణ సీఎంగా కేసీఆర్ 2014 నుంచి 2023 వరకు పని చేశారు. ఆ టైంలో ఆయన పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాలు పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో ఉండేవన్న విమర్శలు వచ్చాయి. సీఎం హోదాలో బయటకు రావడమే అరుదు. వస్తే మాత్రం మరో లెవెల్ లో ఉండేది. పైగా జనాన్ని అతి సమీపం నుంచి మాట్లాడించే పరిస్థితి అసలే చేయలేదు.

అదే ఆప్యాయత, అదే కలుపుగోలుతనం

నిజానికి కామారెడ్డిలో వరద బాధితులతో తిరగాల్సింది.. వారి మధ్య ఉండాల్సింది ప్రధాన ప్రతిపక్ష నాయకుడు. అంటే కేసీఆర్. కానీ ఆయన ఫాంహౌజ్ నుంచి అడుగు బయటపెట్టలేని పరిస్థితి. కానీ సీఎంగా, ప్రతిపక్ష నాయకుడి బాధ్యత ఇలా రెండూ రేవంత్ రెడ్డే పోషిస్తున్నారా అన్నట్లుగా కామారెడ్డి పర్యటనలో జనంతో మమేకం అయ్యారు. పెద్ద పదవి రాగానే ప్రజలను దూరంగా ఉంచే పరిస్థితులు ఇవాళ్టి రాజకీయాల్లో ఉన్నాయ్. కానీ రేవంత్ మాత్రం సీఎం అయినా అదే ఆప్యాయత, అదే కలుపుగోలుతనంతో జనాన్ని ఆకట్టుకుంటున్నారు. సో ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యత ఏంటంటే.. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేలా ఉండాలి. కానీ సీఎంగా ఉన్నప్పుడూ అడుగు బయటపెట్టక, ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలోనూ అడుగు బయటపెట్టక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఫర్ ఎగ్జాంపుల్ హైదరాబాద్ కు 2020, 2021 సంవత్సరాల్లో భారీ వరదలు వచ్చాయి. చాలా ఇండ్లు నీట మునిగాయి. మూసీ మహోగ్రరూపంతో ప్రవహించింది. %చీణ=ఖీ%, ఆర్మీ కూడా వరద సహాయాల్లో పాల్గొన్నాయి. ఆ టైంలో తానున్నానని నాటి సీఎం కేసీఆర్ భరోసా ఇవ్వలేకపోయారు. ప్రగతి భవన్ నుంచి అడుగు బయటపెట్టలేదు. కేసీఆర్ బయటకు ఎందుకు రాలేదని రిపోర్టర్లు ప్రశ్న అడిగితే.. ఆయన సీఎం మస్తు పనులుంటయ్ అని ఆనాడు కేటీఆర్ సమాధానం చెప్పడం తీవ్ర విమర్శల పాలైంది. అదీ సిచ్యువేషన్.

2023లో భారీ కాన్వాయ్‌తో సోలాపూర్ టూర్

అదే పార్టీ పరమైన కార్యక్రమం ఇది చూడండి.. 2023 జూన్ 26న భారీ కాన్వాయ్ తో కేసీఆర్ సోలాపూర్ వెళ్లారు. ఆ కాన్వాయ్‌లో 600 వాహనాలు వెళ్లాయి. 6 కిలోమీటర్ల పొడవునా ఇదే కాన్వాయ్ కనిపించింది. పార్టీ కార్యక్రమాలకైతే ఒకలా.. ప్రజా సమస్యలకైతే మరోలా ట్రీట్మెంట్ ఏంటని అప్పట్లోనే విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. కేసీఆర్ బయటకు రావాలని, ప్రజల గోడు వినాలని, అందుకు సమయం కేటాయించాలని 2021లో రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ కూడా రాశారు. ఇప్పుడు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని రేవంత్ రెడ్డి సీఎం హోదాలో చెబుతూ వస్తున్నారు. అయినా సరే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావట్లేదు. సో గతంలో కేసీఆర్ పెద్ద కార్యక్రమాలు, భారీ బహిరంగ సభలు అయితేనే వెళ్లారు. ప్రజల్ని పరామర్శించిన ఘటనలు చాలా అరుదుగా జరిగాయి. 2021 జూన్ 22న నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ వాసాలమర్రి గ్రామంలో సహపంక్తి భోజనం చేశారు. 23 ఎకరాల్లో 23 రకాల ఫుడ్ ఐటమ్స్ చేశారు. 2,600 మంది గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు. సీన్ కట్ చేస్తే వారి ఇండ్లు పాతవయ్యాయని చెప్పి కూల్చేయించి.. మళ్లీ కట్టించలేని పరిస్థితి. ఈ గ్రామం కూడా ఎర్రవల్లి ఫాంహౌజ్ కు వెళ్లే రూట్లోనే ఉండడంతో ఈ మాత్రం ప్రోగ్రామ్ చేశారన్న విమర్శలు నాడు వచ్చాయి.

# బాబోయ్.. ఈ ఖర్చులు భరించలేం!



హైదరాబాద్, కేంద్రంలోని ఎన్డీయే పాలనలో ధరాఘాతంతో పేద, మధ్యతరగతి ప్రజల జీవనం అస్తవ్యస్థమైంది. ద్రవ్యోల్బణం నియంత్రణలో మోదీ సర్కారు వైఫల్యం.. సామాన్యుడి బతుకు చిత్రాన్ని ఛిద్రం చేస్తున్నది. గడిచిన మూడేండ్లలో ఇంటి ఖర్చులు భారీగా పెరిగిపోయాయని, నిత్యావసరాలను కూడా కొనలేకపోతున్నామని దేశంలోని 58 శాతం మంది ప్రజలు లబోదిబోమంటున్నారు. పొదుపు మాట అటుంచితే, పిల్లల స్కూల్ ఫీజుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సిన దుస్థితి వాటిల్లిందని మెజార్టీ ప్రజలు వాపోతున్నారు. ఈ మేరకు మార్కెట్ రిసెర్చ్ సంస్థ 'వరల్డ్ ప్యానెల్ బై న్యూమరేటర్' తాజా సర్వేలో వెల్లడించింది.

మూడేండ్లలోనే పైపైకి

ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకోవడంతో నిత్యావసరాల కోసం చేసే ఖర్చులు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఒక్కో ఇంటిలో సగటున చేసే త్రైమాసిక ఖర్చు మూడేండ్లలోనే 33 శాతం కంటే ఎక్కువగా పెరిగినట్టు 'వరల్డ్ ప్యానెల్ బై న్యూమరేటర్' సర్వేలో తేలింది. 2022లో త్రైమాసిక గృహ వ్యయం రూ. 42 వేలుగా ఉంటే, 2025నాటికి రూ. 56 వేలకు చేరుకొన్నట్టు సర్వే తెలిపింది. నిత్యావసరాల ఖర్చు పెరిగిపోతుండటంతో తక్కువ ఆదాయం కలిగిన పేద, దిగువ మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు సర్వే అభిప్రాయపడింది. పాలు, పండ్లు, నూనె, బియ్యం, పప్పులు, సబ్బు వంటి నిత్యావసరాల ధరలు మండిపోతుండటంతో సామాన్యుల బడ్జెట్ గతి తప్పినట్టు సర్వేలో పాల్గొన్న మెజార్టీ ప్రజలు వాపోయారు. స్కూల్ ఫీజులు కూడా భారీగా పెరిగిపోవడంతో కొత్తగా అప్పులు చేయాల్సిన దుస్థితి వాటిల్లుతున్నట్టు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

నిరాశలోనే..

ధరల కట్టడిలో కేంద్రం తీసుకొంటున్న చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తాయని వినియోగదారులు విశ్వసించడంలేదు. ఆర్బీఐ మేలో విడుదల చేసిన కన్జూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్‌లో సూచీ విలువ 95.4కు పరిమితమవ్వడమే దీనికి రుజువు. దీన్ని ధ్రువపరుస్తూ.. ధరాఘాతం ఇలాగే కొనసాగితే, రానున్న మూడు నెలల్లో తమ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చని సర్వేలో పాల్గొన్న 59 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు. దివాలానే తమకు శరణ్యమని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం తీసుకొనే చర్యలతో తమ ఆర్థిక భారం తగ్గొచ్చని 11 శాతం మంది ఆశాభావం వ్యక్తం చేశారు.

చవకైన వాటి కోసం..

పెరుగుతున్న ఖర్చులను నియంత్రించుకోవడానికి మార్కెట్‌లో చవగ్గా దొరికే వస్తువులను ఎంచుకొంటున్నట్టు, అత్యవసరమైతేనే ఆ వస్తువులను ఖరీదు చేస్తున్నట్టు ఏకంగా 80 శాతం మంది తెలిపారు. అదనపు ఆదాయం వస్తే, భవిష్యత్తు అవసరాల కోసం దాన్ని పొదుపు చేస్తామని 54 శాతం మంది పేర్కొన్నారు. సర్వేలో మొత్తంగా 6 వేల మంది పాల్గొంటే, ప్రతీ ఏటా 14 శాతం మేర ధరలు పెరుగుతున్నాయని మెజార్టీ ప్రజలు అభిప్రాయపడ్డారు. ధరాఘాతాన్ని తగ్గించడానికి కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అవసరమైతేనే కొంటున్నారు

పెరిగిన ధరలతో తమకు ఏవైతే అవసరమో వాటినే ప్రజలు కొంటున్నారు. వృథా ఖర్చులు తగ్గాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇది స్పష్టంగా కనిపిస్తున్నది. భవిష్యత్తు దృష్ట్యా పొదుపు చేయడం, అప్పులను తీర్చడంపై ప్రజలు దృష్టిసారిస్తున్నారు.

# భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

సిడ్నీ, భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు- పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా అల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై అల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు.అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ- గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

# పాట్నా-ఢిల్లీ మధ్య వందేభారత్ స్లీపర్ ట్రైన్

న్యూఢిల్లీ, వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ ప్రారంభించనున్నది. ఢిల్లీ నుంచి పాట్నా మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు ఆ శాఖ ఏర్పాట్లు- చేస్తున్నది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్ మీదుగా వెళ్తుంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ భావిస్తున్నట్లు- తెలుస్తోంది. నవంబర్ 22వ తేదీన ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అయితే ఆ తేదీలోగానే ఎన్నికల కమిషన్ ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబర్ 15లోగా ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు కేవలం డే జర్నీ వందేభారత్ రైళ్లను మాత్రం నడుస్తున్నాయి. అయితే వందేభారత్ స్లీపర్ రైళ్ల వల్ల రాత్రి జర్నీ కూడా సుఖంగా సాగనున్నది. దీపావళి సీజన్ సందర్భంగా ఆ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ, పాట్నా మధ్య ప్రయాగ్‌రాజ్ మార్గంలో వెళ్లే వందేభారత్ రైలు కేవలం 11.5 గంటల్లో తన జర్నీ పూర్తి చేస్తుంది. అయితే ఇదే మార్గంలో వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు 23 గంటల సమయం పడుతోంది.బీఎంఈఎల్ కంపెనీ వందేభారత్ స్లీపర్ రైలును ఉత్పత్తి చేస్తున్నంది. ప్రస్తుతం రాజధాని ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ట్రావల్ ఆప్షన్ల కంటే ఆధునిక రీతిలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెడుతున్నారు. ఆ రైలు గంటకు సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైళ్లలో కేవలం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిల్లో 11 ఏసీ-3 -టైర్ కోచ్‌లు, రెండు ఏసీ 2 -టైర్, ఓ ఏసీ ఫస్ట్‌క్లాస్ కోచ్ ఉంటుంది. సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ డోర్లు ఉన్నాయి.

# అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు

హైదరాబాద్, ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

# జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం

అమరావతి, మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# జైరామ్ వ్యాఖ్యలు అహంకారపూరితం

హైదరాబాద్, దేశ రాజకీయాలు కేవలం రెండు పార్టీలకే పరిమితం అన్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరంతర వైఫల్యాలకు ప్రధాన కారణం ఇదేనని ధ్వజమెత్తారు. 'మాకు మద్దతివ్వకపోతే.. మీరు బీజేపీ పక్షాన ఉన్నట్లే' అనే అహంకారపూరిత వైఖరి దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను ఒంటరిని చేసిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల వైఖరిపై జైరాం రమేష్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు. దేశం ఒకప్పుడు ఉన్నట్లు-గా ఇప్పుడు రెండు ముక్కల దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. 'జైరాం గారు, ఇలాంటి అహంకారమే మీ పార్టీని జాతీయ రాజకీయాల్లో విఫలం చేసింది. 'మాతో ఉంటేనే మిత్రులు, లేకుంటే వాళ్ల వైపు ఉన్నట్లే' అనే వాదన అసమర్థనీయమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు బీ-టీమ్ కాదని, బీజేపీకి కూడా బీ-టీమ్ కాదని తేల్చి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల 'ఏ-టీమ్' అని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయ ఆటల్లోకి లాగే బదులు, తమ పార్టీ ఎదుర్కొంటు-న్న వైఫల్యాలపై దృష్టి పెట్టాలని జైరాం రమేష్‌కు హితవు పలికారు. భారతదేశ రాజకీయాలు కేవలం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే నడుస్తున్నట్లు-గా భావించడం వారి వైఫల్యాలకు మరో ఉదాహరణ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యతలు తెలంగాణ ప్రజలకు కోసమేనని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, ఆకాంక్షలు, వారి గొంతుకగా ఢిల్లీలో నిలబడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రాజకీయాల ఆటల్లో తాము భాగస్వాములం కాదని తేల్చిచెప్పారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు విమర్శలు చేయడం మానుకుని, తమ పార్టీ పాలనాపరమైన, ఎన్నికల వైఫల్యాలపై కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

## పొరుగు దేశానికి ఏమైంది..!

ఢాకా,భారత దేశానికి పొరుగున ఉన్న దేశం బంగ్లాదేశ్. ఒకప్పుడు ఈ దేశానికి పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం ఇండియా బాసటగా కూడా నిలిచింది. ఇప్పుడు సీన్ కట్ చేస్తే ఈ పొరుగు దేశం పాకిస్తాన్ బాటలో పయనిస్తుంది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు జరిగి ఏడాది గడిచింది. అయినప్పటికీ ఈ దేశం పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. షేక్ హసీనా హయాంలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీని నుంచి బయటపడటానికి ఆ దేశ ఆర్థిక సలహాదారులు అంతర్జాతీయ సంస్థల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.. అసలు ఏమైంది బంగ్లాదేశ్‌కు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

IMF నుంచి రుణం కోసం ఎదురు చూపులు..

పాకిస్తాన్ లాగే బంగ్లాదేశ్ కూడా IMF నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకార సంస్థల నుంచి ఆశించిన మొత్తంలో డబ్బు అందడం లేదని ఆర్థిక సలహాదారు డాక్టర్ సలాపుద్దీన్ అహ్మద్ అన్నారు. "కనీసం$30 బిలియన్లు అవసరం. బదులుగా, ప్రభుత్వం IMF నుంచి కేవలం ఒకటి నుంచి ఒకటిన్నర బిలియన్ డాలర్లు పొందడానికి ఇబ్బంది పడుతోంది" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ 2022లో IMFతో $4.7 బిలియన్ల రుణ ఒప్పందంపై సంతకం చేసింది. ఫిబ్రవరి 2023 నుంచి జూన్ 2024 వరకు మూడు విడతలుగా బంగ్లాదేశ్ IMF2.31 బిలియన్లను అందుకుంది. అయితే షరతులు నెరవేర్చకపోవడంతో గత ఏడాది డిసెంబర్‌లో IMF నాల్గవ విడత నిధులు విడుదల చేయలేదు. తరువాత వివాదాలు పరిష్కారం అవ్వడంతో.. ఈ ఏడాది జూన్‌లో IMF నాల్గవ, ఐదవ విడతలుగా $1.33 బిలియన్లను విడుదల చేసింది.

వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోన్న బంగ్లాదేశ్..

ఢాకాలోని అగర్గావ్‌లోని పికెఎస్ఎఫ్ భవన్‌లో వాతావరణ శిక్షణ వర్క్‌షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆ దేశ ఆర్థిక సలహాదారు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రస్తుతం వాతావరణ సంక్షోభంతో సతమతమవుతోందని అన్నారు. దేశంలో వేడి పెరుగుతోందని, వరదలు, సముద్రాల నీటి మట్టం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి బంగ్లాదేశ్‌కు దాదాపు 30 బిలియన్ డాలర్లు అవసరం అని ఆయన అన్నారు. ఒకటిన్నర సంవత్సరాలలో 5 బిలియన్ డాలర్ల కోసం దేశం చర్చలు జరపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం సామాన్య ప్రజల సహకారంతో ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అనేక చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. 2024 జూలై నెలలో బంగ్లాదేశ్‌లో ఒక సామూహిక తిరుగుబాటు జరిగింది. ఇది విద్యార్థుల నిరసనలతో మొదలైంది. ప్రభుత్వ ఉద్యోగాలలో కోటాల విధానంలో వివక్షకు వ్యతిరేకంగా జరిగిన ఈ తిరుగుబాటు, హింసాత్మక ఘర్షణలకు దారితీసి, చివరికి నాటి ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లేలా చేసిన విషయం తెలిసిందే.

## ఏమైంది.. మైండ్ దొబ్బిందా?

వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మైండ్ దొబ్బినట్లు కనిపిస్తోంది. మానసిక పరిస్థితి సరిగా ఉండా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే.. భారత్ రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటుందన్న కారణంగా 50 శాతం టారిఫ్‌లు విధించాడు. తర్వాత ఇండియా, రష్యాను దూరం చేసుకున్నామని తన సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. తాజాగా రెండో దశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. రష్యా ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని ప్రభుత్వ భవనాలపై 810 డ్రోన్లు, 13 క్షిపణులతో భారీ దాడి చేసిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ దాడి యుద్ధం ఆరంభమైనప్పటి నుంచి అత్యంత తీవ్రమైనదిగా పరిగణించబడుతోంది. ఇది రష్యా యుద్ధ వ్యూహంలో మరింత ఉధృతిని సూచిస్తుంది. ట్రంప్ నిర్ణయం రష్యా ఆర్థిక వ్యవస్థను కుదించి, రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను శాంతి చర్చలకు ఒత్తిడి తేవడమే లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది.

రష్యన్ చమురు కొనుగోలుదారులే టార్గెట్..

ట్రంప్ ప్రభుత్వం రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండో దశ ఆంక్షలు, సెకండరీ టారిఫ్‌లను విధించే దిశగా సాగుతోంది. ఇండియా, చైనా వంటి దేశాలు రష్యన్ చమురును పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నాయి, ఇది రష్యా యుద్ధ యంత్రాంగానికి ఆర్థికంగా మద్దతు ఇస్తుందని అమెరికా ఆరోపిస్తోంది. ఇండియాపై ఇప్పటికే 50% టారిఫ్‌లు విధించింది. చైనాపై 145% టారిఫ్‌లు ప్రకటించబడినప్పటికీ, 90 రోజులపాటు వాటిని నిలిపివేశారు. ఈ ఆంక్షలు రష్యా చమురు ఆదాయాన్ని తగ్గించడం ద్వారా ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరచడానికి ఉద్దేశించినవి. ఇది రష్యా బడ్జెట్‌లో సుమారు మూడింట ఒక వంతు ఆదాయాన్ని అందిస్తుంది.

ఆర్థిక ఒత్తిడి వ్యూహం వెనుక సవాళ్లు..

అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ రష్యా ఆర్థిక వ్యవస్థను 'పూర్తి కుప్పకూలడం' ద్వారా మాత్రమే పుతిన్ శాంతి చర్చలకు రాగలడని వాదించారు. అయితే, ఈ వ్యూహం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. రష్యా ఇప్పటికే 20 వేలకన్నా ఎక్కువ ఆంక్షలను ఎదుర్కొంటోంది, కానీ 'షాడో ఫ్లీట్' వంటి వ్యవస్థల ద్వారా చమురు వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రష్యన్ చమురు ఎగుమతులను పూర్తిగా నిలిపివేయడం దాదాపు అసాధ్యం.

# ప్రజల డబ్బు బయటకు తెచ్చేందుకు.. జీఎస్టీ 2.0తో మోదీ భారీ ప్లాన్

న్యూఢిల్లీ,జీఎస్టీ 2.0: జీఎస్టీ బొనాంజా రానే వచ్చింది. ఇకపై 5 శాతం, 18 శాతం రెండే శ్లాబులు. మిడిల్ క్లాస్ కు రిలీఫ్, ఫెస్టివల్ సీజన్ ధమాకా.. లోకల్ మార్కెట్స్ కు బూస్టప్.. అమెరికన్ టారిఫ్స్ కు చెక్ ఇవే టార్గెట్ గా సరికొత్తగా జీఎస్టీ మన ముందుకు వచ్చేసింది. సెప్టెంబర్ 22 విడుదల. దసరా నవరాత్రి ఉత్సవాలు, అలాగే దీపావళి ఫెస్టివ్ సీజన్ ఉంది. ఇక పండగే పండగా? జీఎస్టీ సంస్కరణలతో మొత్తం మారిపోతుందా?

ఫెస్టివల్ సీజన్‌కు ముందు జీఎస్టీ ధమాకా

రైట్.. భారత్ లో జీఎస్టీ సంస్కరణలతో ఫెస్టివల్ సీజన్ బూస్టప్ కాబోతోందా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. ఎక్కువగా మిడిల్ క్లాస్ కు రిలీఫ్ ఇచ్చేలా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంది. ఇంకొద్ది రోజుల్లో మనదేశంలో బిగ్గెస్ట్ ఫెస్టివల్ సీజన్ మొదలవుతుంది. దసరా నవరాత్రి ఉత్సవాలు, అలాగే దీపావళి పండగలు ఉన్నాయ్. ఈ టైంలో రిటైల్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, బట్టలు, ఆభరణాలు, స్వీట్స్, గృహోపకరణాలు, గిఫ్ట్ ఐటెమ్స్ వంటి రంగాల్లో భారీ కొనుగోళ్లు జరుగుతాయి. మార్కెట్లు కళకళలాడుతుంటాయ్. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ లెక్కల ప్రకారం 2024లో దీపావళి సీజన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 3.5 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. నవరాత్రి సీజన్‌లో ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనే దాదాపు 1-1.5 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. 2025లో ఈ నెంబర్ దేశవ్యాప్తంగా మరింత పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జీఎస్టీ తగ్గించేశారు. ఈ పండుగల టైంలో ఆభరణాలు 30-40% వ్యాపారం, ఎలక్ట్రానిక్స్ 20-25%, ఆటోమొబైల్స్ 15-20%, దుస్తులు 20%, స్వీట్స్, గిఫ్ట్స్ లాంటివి బాగా అమ్ముడవుతాయి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలు దీపావళి సేల్స్‌లో దాదాపు 50 వేల కోట్ల రూపాయల బిజినెస్ చేస్తాయి. సో ఈసారి జీఎస్టీ ధామాకాతో పండగ బిజినెస్ 4 లక్షల కోట్ల రూపాయలు దాటేస్తుందన్న లెక్కలున్నాయ్. అదే జరిగితే మన ఎకానమీకి కొత్త బూస్టప్ వచ్చే ఛాన్స్ ఉంది.

ఇకపై 5%, 18 శాతం స్లాబ్ లే

జీఎస్టీ స్లాబ్‌లు ఇది వరకు 5%, 12%, 18%, 28 శాతంగా ఉండేవి. ఇప్పుడు వాటిని రెండుకు కుదించారు. అంటే 5%, 18% శాతం మాత్రమే ఉంచారు. మిడిల్ క్లాస్ ప్రజలు రోజువారీ వాడే చాలా వస్తువులపై జీరో జీఎస్టీ తీసుకొచ్చారు. 12%, 28% స్లాబ్‌లను తొలగించడం వల్ల చాలా వస్తువులు 5% లేదా 18 శాతం స్లాబ్‌లోకి వచ్చేశాయి. ఒక్కసారి ఆ లిస్ట్ ఏంటో చూద్దాం. స్టేషనరీ వస్తువులు, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్సులపై జీరో, కిరాణా సామాన్, బైక్స్, 1200 సీసీ లోపు కార్లపై జీఎస్టీలు తగ్గించారు. వెన్న, నెయ్యి, డ్రై ఫ్రూట్స్, మిల్క్, సాస్ లు, మాంసం, స్వీట్లు, జామ్, ఫ్రూట్ జెల్లీస్, కొకొనట్ వాటర్, నమ్ కీన్, వాటర్ బాటిల్స్, ఐస్ క్రీమ్, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్ సెరెల్స్ వంటి వాటిపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ ఉండగా, ఇకపై 5 శాతం రేట్ వర్తిస్తుంది. టీవీలు, %ూజ%లు, డిష్ వాషర్లు, వాషింగ్ మెషిన్లు 28% నుంచి 18 శాతానికి తగ్గాయి. టూత్ పౌడర్, ఫీడింగ్ బాటిల్స్, టేబుల్ వేర్, కిచెన్ వేర్, గొడుగులు, వంట పాత్రలు, సైకిళ్లు, వెదురు ఫర్నీచర్, దువ్వెనలు 12 శాతం నుంచి 5 శాతానికి షాంపూ, టాల్కం పౌడర్, టూత్ పేస్ట్, టూత్ బ్రష్ లు, ఫేస్ పౌడర్, సోప్, హెయిర్ ఆయిల్ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గుతున్నాయ్. సిమెంట్ పై ట్యాక్స్ 28 శాతం నుంచి 18 శాతానికి కట్ డౌన్ చేశారు. దీంతో నిర్మాణ రంగానికి చాలా బూస్టప్ వస్తుందంటున్నారు. పెట్రోల్, ఎల్పీజీ, సీఎన్జీ వెహికల్స్ పై ట్యాక్స్ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గబోతోంది. 1,200 సీసీ కంటే ఎక్కువుండే పెట్రోల్ కార్లు, 1,500 సీసీ కంటే ఎక్కువుండే డీజిల్ కార్లకు 40 శాతం %+ూ% వర్తిస్తుంది. అలాగే ఎలక్ట్రికల్ వెహికల్స్ కు ప్రస్తుతం ఉన్న 5 శాతం రేట్ కంటిన్యూ అవుతుంది. ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ ప్రకటించిన నెక్స్ట్ జనరేషన్? జీఎస్టీ సంస్కరణలకు ఆమోదం తెలిపామన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.

జీఎస్టీ మార్పులతో కేంద్రంపై రూ.48 వేల కోట్ల ఎఫెక్ట్

రోజువారీగా వినియోగించే ఆహార, పానీయాలపై ట్యాక్స్ పూర్తిగా ఉండదని, చపాతీ, పరాటాకు ప్రస్తుతం 5 శాతం ట్యాక్స్ ఉండగా, ఇకపై ట్యాక్స్ ఉండదు. పాన్ మసాలా, సిగరెట్లు, కార్బొనేటెడ్ షుగర్ డ్రింక్స్ పై, హైఎండ్ కార్లపై మాత్రం 40 శాతం స్లాబ్ ఉండాలని డిసైడ్ చేశారు. సో ఇలా జీఎస్టీల్లో మార్పులతో దాదాపు 48 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందంటున్నారు. అయితే ఎకానమీ స్థిరంగా ఉంచడం, దేశీయంగా వినియోగం పెంచడం, అమెరికన్ టారిఫ్ ఎఫెక్ట్ ను తగ్గించడం వంటి వాటికి ఉపయోగపడుతుందంటున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాలు మెరుగుపడతాయని, చిన్న వ్యాపారులు ఈజీగా బిజినెస్ చేసుకోవచ్చని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజలపై భారం తగ్గించేందుకు జీఎస్టీలో సంస్కరణలు చేశామన్నారు ప్రధాని మోడీ. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభించాక పన్ను విధానంలో ఇదే అతిపెద్ద సవరణ. రైట్ జీఎస్టీ తగ్గించారు. మరి మనకేంటి? మన జేబులో ఎంత మిగులుతుంది? కారు కొంటే ఇది వరకు రేటుకు, ఇప్పటి రేటుకు ఎంత తేడా వస్తుంది? ఇది మిడిల్ క్లాస్ ఇంటి బడ్జెట్ పై తగ్గిన జీఎస్టీ ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుంది? జనానికి మిగిలిన డబ్బును మళ్లీ మార్కెట్లో పెడుతారని ప్రభుత్వం నమ్మి ఈ జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిందా?




మన ఇంటి బడ్జెట్‌లో మిగిలేదెంత?

జీఎస్టీ తగ్గింది.. రెండు శ్లాబులకు కుదించారు. కొన్ని ప్రొడక్ట్స్ పై జీఎస్టీ మొత్తానికే ఎత్తేశారు. మరి ఈ మార్పులతో మన పర్స్ లో ఎంత వరకు మిగులుతుంది? ఎలా మిగులుతుందో వన్ బై వన్ చూద్దాం. ఫస్ట్ ఇంటి బడ్జెట్ లెక్కలు వేద్దాం. ముఖ్యంగా నెలవారీ కిరాణా సామాన్ అందరికీ అవసరమే. రోజువారీ వాడే హెయిర్ ఆయిల్ దగ్గర్నుంచి బిస్కెట్ల దాకా 5 శాతం జీఎస్టీ స్లాబ్ లోకి రావడంతో చాలా వరకు ఖర్చులు తగ్గినట్లే. ఫర్ ఎగ్జాంపుల్ నలుగురు ఉండే కుటుంబానికి నెలకు 5 వేల రూపాయలు అయ్యే కిరాణా బిల్లు ఇప్పుడు కొనే వస్తువుల ఆధారంగా ఇంచుమించు 500 నుంచి 800 రూపాయల వరకు తగ్గుతుంది. ఇందులో స్టేషనరీ ఖర్చులు కూడా వేసుకుంటే వాటిపై జీఎస్టీ జీరో చేశారు. ఫైనల్ గా ఇంకింత బడ్జెట్ తగ్గుతుంది. సో ఇంటి బడ్జెట్ ఎంతో కొంత తగ్గినట్లే కదా.


లైఫ్, హెల్త్ ఇన్సూరెన్సులపై జీరో జీఎస్టీ

నెక్స్ట్ లైఫ్, హెల్త్ ఇన్సూరెన్సుల సంగతి చూద్దాం. ఇందులో %+ూ% 18% నుండి సున్నాకి తగ్గించారు. అంటే కంప్లీట్ రిలీఫ్ అన్న మాట. ఉదాహరణకు భార్య, భర్త ఇద్దరు పిల్లలు ఉండే కుటుంబం ఏడాదికి 25 వేల రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ కు కడుతుందనుకుందాం. 18 శాతం జీఎస్టీ లేకపోవడంతో డైరెక్ట్ గా 4,500 రూపాయలు ఆదా అవుతాయి. సో నెక్స్ట్ ప్రీమియం 20,500 రూపాయలు కడితే సరిపోతుందన్న మాట. ఇప్పుడు చిన్న కార్ల సంగతి చూద్దాం. వీటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. డైరెక్ట్ గా 1200 సీసీ లోపు పెట్రోల్ కారు, లేదంటే 1500 సీసీ కెపాసిటీ డీజిల్ కారు కొంటే 18 శాతం జీఎస్టీ కారణంగా జనం 60 వేల రూపాయల నుంచి 80 వేల రూపాయల్ని ఆదా చేసుకోవచ్చు. సపోజ్ ఒక కారు 7.5 లక్షల ఎక్స్ షో రూమ్ ప్రైస్ ఉందనుకుందాం. 28 శాతం జీఎస్టీ అయితే 2.10 లక్షలు కట్టాల్సి వస్తుంది. అదే ఇప్పుడు 18 శాతం జీఎస్టీతో కట్టాల్సింది ఒక లక్షా 35 వేలు మాత్రమే. అంటే స్ట్రెయిట్ %ఖుఋం% మనకు 75 వేల రూపాయలు తగ్గిపోతుంది. చిన్న కుటుంబం, చిన్న కారు కొనే వారికి బిగ్ రిలీఫే కదా. ఈ దసరా, దీపావళికి కార్లు కొనే వారికి ఇంతకంటే ఏం కావాలి? ఈ 75 వేల రూపాయలను రకరకాల పొదుపు మార్గాల్లోకి మళ్లించుకోవచ్చు. %ఖీణ% వేసుకోవచ్చు, హెల్త్, టర్మ్ ఇన్సూరెన్స్ లేకపోతే తీసుకోవచ్చు. అవి కూడా జీరో అయ్యాయి. ఇందులోనూ డబ్బు మిగులుతుంది. చిన్న పిల్లలుంటే సుకన్య సమృద్ధి యోజన, లేదంటే %ఞాఖీ% లాంటి వాటిల్లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు.

ఫర్టిలైజర్స్ పై ప్రతి లక్షలో రూ.10 వేలు మిగిలే చాన్స్

ఇక రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇచ్చేలా సిమెంట్ జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఒక 60 ఇంచుల LED టీవీ 60 వేల రూపాయలు ఉందనుకుంటే.. ఇప్పుడు జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గడంతో యావరేజ్ గా 6 వేల రూపాయలు తగ్గుతుంది. ఇక పండగ ఆఫర్లు ఉండనే ఉంటాయి. అవసరం లేని వారు కూడా పండగ సీజన్ లో ఇలాంటి వస్తువులు కొనే అవకాశం ఉంటుంది. సో మార్కెట్ బూస్టప్ అవుతుందన్న మాట. ఇక వ్యవసాయం విషయానికొస్తే ఫర్టిలైజర్ ఇన్ పుట్స్, ట్రాక్టర్స్ వాటి విడిభాగాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో ఇవి రైతుల ఖర్చులను చాలా వరకు ఆదా చేస్తాయి. ఉదాహరణకు జీఎస్టీలో మెన్షన్ చేసిన అగ్రికల్చర్ రిలేటెడ్ ప్రొడక్ట్స్ కు 5 ఎకరాలకు లక్ష రూపాయలు ఖర్చయితే%ఔ% వేసిన పంట, వాడిన ఫర్టిలైజర్ల మోతాదు ఆధారంగా యావరేజ్ గా ప్రతి లక్ష రూపాయల ఖర్చులో పదివేలు మిగిలే అవకాశం ఉంటుంది. అంటే రైతుకు చాలా రిలీఫే. మరో ఎగ్జాంపుల్ చూద్దాం. ట్రాక్టర్స్ పై జీఎస్టీ 5 శాతానికి తగ్గించారు. యావరేజ్ గా ఓ ట్రాక్టర్ 6 లక్షల రూపాయలు ఉందనుకుంటే దానిపై ప్రస్తుత 5 శాతం జీఎస్టీతో 30 వేలు అవుతుంది. అంటే 6 లక్షల 30 వేలు. అదే అంతకు ముందు అయితే 6 లక్షల 72 వేలు. సో ఇప్పుడు తగ్గిన జీఎస్టీతో యావరేజ్ గా 42 వేల రూపాయలు రైతులకు ఆదా అయినట్లే. రైతుల ఖర్చులు తగ్గి లాభాలు పెరిగితే రూరల్ ఎకానమీ పెరుగుతుందన్న లెక్కల్ని కేంద్ర ప్రభుత్వం వేసుకుంది. చిన్న కార్లు, బైక్‌లు, టీవీలు, %ూజ%లు, రియల్ ఎస్టేట్ కు బూస్టప్ గా సిమెంట్ రేట్ తగ్గడం అన్నీ సెప్టెంబర్ 22 నుంచి చౌకగా మారుతాయి. పండుగ సీజన్ లో బడ్జెట్ షాపింగ్ ఇదే సరైన టైం. ఆఫర్లు ఇస్తాయా లేదంటే.. ఎలాగూ కస్టమర్లకు బెనిఫిట్ జరుగుతుంది కదా అని

# పరీక్ష రద్దే మార్గమా.. టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం రీవాల్యుయేషన్‌కు అవకాశమే లేదు



హైదరాబాద్, టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దడమా? లేక మళ్లీ మెయిన్స్ పరీక్షలు నిర్వహించడమా? ఇది ఇప్పుడు టీజీపీఎస్సీ ముందున్న అతిపెద్ద సవాల్. 'మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దండి.. లేదా పరీక్షలు పెట్టండి' అంటూ హైకోర్టు తాజా తీర్పుపై ఈ సంశయం నెలకొన్నది. టీజీపీఎస్సీ నిబంధనలు రూల్-3 (9) (డీ) ప్రకారం రీవాల్యుయేషన్‌కు ఆస్కారమే లేదు. హైకోర్టు మాత్రం పున:మూల్యాంకనం చేయాలని తీర్పునిచ్చింది. ఒకసారి మూల్యాంకనం చేశాక, మరోసారి చేయవచ్చా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మెయిన్స్‌ను రద్దు చేయడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. యూపీఎస్సీ కూడా రీ వాల్యుయేషన్ చేయడంలేదని, టీజీపీఎస్సీ కూడా రీ వాల్యుయేషన్ చేస్తే కొత్త చిక్కులు కొని తెచ్చుకున్నట్టేనని వారు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. రీ వాల్యుయేషన్ చేస్తే మళ్లీ కేసులు, వివాదాలు ముసిరే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా పరీక్షలను రద్దుచేయడమే శ్రేయస్కరం అని, మాడరేషన్ అంత సులభంకాదని నిపుణులు సూచిస్తున్నారు.

రీ వాల్యుయేషన్ సాధ్యమేనా?

గ్రూప్-1 మెయిన్స్ జవాబుపత్రాలను రీ వాల్యుయేషన్ చేయడం సులభమేనా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను దాదాపు 21 వేల మంది అభ్యర్థులు రాశారు. ఒక్కో అభ్యర్థి 7 పేపర్ల చొప్పున పరీక్షలు రాశారు. అంటే దాదాపు 1.47లక్షల సమాధాన పత్రాలు ఉంటాయి. కమిషన్ నిబంధనల ప్రకారం జవాబుపత్రాలను ఇద్దరు వాల్యుయేటర్ల చేత మూల్యాంకనం చేయించారు. ఆ తర్వాత మార్కుల్లో 15 శాతం తేడాలుంటే మూడోసారి మూల్యాంకనం చేయించారు. ఒకవేళ మళ్లీ మూల్యాంకనం చేసినా గతంలో వేసిన మార్కుల ప్రభావం పడుతుందని అభ్యర్థులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. మార్కుల్లో పెద్ద తేడా ఉండదని, మళ్లీ అన్యాయమే జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బధవారం ప్రత్యేకంగా భేటీ కానున్నది.

మాడరేషన్ అంటే ఇదే!

హైకోర్టు తీర్పులో మాడరేషన్ అన్న పదాన్ని వినియోగించింది. జవాబుపత్రాల మూల్యాంకనంలో వివక్షకు తావు లేకుండా రాసిన జవాబు పత్రాలను ప్రామాణికంగా తీసుకుని సమాన న్యాయం చేయడమే మాడరేషన్. తెలుగు, ఇంగ్లిష్ అన్న తేడాల్లేకుండా సమన్యాయం చేయడమే ఈ పద్ధతి ముఖ్య ఉద్దేశం. సహజంగా మూల్యాంకనంలో ఒక్కో వాల్యుయేటర్ ఒక్కో రకంగా మార్కులు వేస్తారు. ఈ క్రమంలో తెలుగు, ఇంగ్లిష్ మీడియం వారిలో ఎవరో ఒకరికి అన్యాయం జరుగుతుంది. ఇలాంటి అన్యాయానికి తావులేకుండా రాసిన కంటెంట్ ఆధారంగా మార్కులేయడమే మాడరేషన్ అని నిపుణులు చెప్తున్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

ఏలూరు,వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, భౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

## దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

ఖాట్మాండు,బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు-చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు- వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు- సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷-లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు- తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు- మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు- ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు- వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు- మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు- వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు. దాంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లతో స్పందించారు. ఒక దశలో పోలీసులు తట్టుకోలేక పార్లమెంట్ కాంపౌండ్‌లోకి వెనక్కి వెళ్లిపోయారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ..దంపతులు అక్కడిక్కడే మృతి

ఖమ్మం,ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందారు. ఈసంఘటన మంగళవారం చోటు-చేసుకుంది. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50)గా గుర్తించారు. వీరు తక్కెళ్లపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# కేటీఆర్,లోకేష్ కు అదే తేడా!



హైదరాబాద్,రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం.. శాశ్వత మిత్రత్వం కూడా ఉండదు. కాలానికి తగ్గట్టు.. పరిస్థితులకు తగ్గట్టు శత్రువులు మిత్రులు అవుతారు.. మిత్రులు శత్రువులుగా మారుతారు. అయితే హుందాతనం పాటించిన వారే గుర్తింపు పొందుతారు. అయితే ఒక రెండేళ్ల పాటు వెనక్కి వెళ్తే.. తెలుగుదేశం పార్టీ ఎన్నెన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపంలో.. తెలంగాణలో బిఆర్ఎస్ రూపంలో ఇక తెలుగుదేశం పార్టీ క్లోజ్ అనుకున్నారు. అంతలా ఆ పార్టీని వెంటాడారు కెసిఆర్, జగన్. అయితే ఇప్పుడు జగన్ మాట అటు ఉంచితే కేసిఆర్, కేటీఆర్ విషయంలో మాత్రం తెలుగుదేశం నాయకత్వం ఆ స్థాయిలో విరుచుకు పడడం లేదు. హుందాగానే వ్యవహరిస్తోంది.

రేవంత్ సంచలన ఆరోపణలు..

మొన్న మధ్యన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. నారా లోకేష్ ను కేటీఆర్ అర్ధరాత్రి కలిసారని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మద్దతు కోసం ప్రయత్నించారన్నది రేవంత్ ఆరోపణ. లేలే లోకేష్ ను కలవాల్సిన అవసరం తనకు ఏముందని కేటీఆర్ ప్రశ్నించారు. అయినా కలిస్తే తప్పేముందని వ్యాఖ్యానించారు. అయితే ఆ వివాదం పై తాజాగా మాట్లాడారు నారా లోకేష్. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ను ఎందుకు కలవకూడదని.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. వివిధ సందర్భాల్లో కేటీఆర్ ను కలిసినట్లు చెప్పారు. కేటీఆర్ ను కలవాలంటే రేవంత్ రెడ్డిని అడగాలా అంటూ ఆ వివాదానికి ఒక బ్రేక్ ఇచ్చారు. కేటీఆర్ ఇబ్బంది పడకుండా మాట్లాడారు.

టిడిపి అంతానికి కుట్ర..

అయితే తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయాలని చూశారు కేసీఆర్ అండ్ కేటీఆర్. కానీ ప్రస్తుతం అదే టిఆర్ఎస్ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీ నిలబడుతుందా లేదా అన్న అనుమానం ఉంది. ఇటువంటి సమయంలో ఆ పార్టీని నిలువరించాలన్న ప్రయత్నం చేయలేదు. పైగా కవితను టిడిపిలోకి తీసుకొని రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తారా అన్న ప్రశ్నకు కూడా లోకేష్ తనదైన రీతిలో సమాధానం చెప్పారు. కవితను పార్టీలోకి తీసుకోవడం అంటే జగన్మోహన్ రెడ్డిని చేర్చుకోవడం అన్నట్టు మాట్లాడారు. అది ఎంత మాత్రం సాధ్యం కాదని చెప్పారు. బిఆర్ఎస్ కష్టాల్లో ఉండగా.. ఆ పార్టీని మరింత కష్టాల్లో నెట్టే ప్రయత్నం చేయమని లోకేష్ సంకేతాలు ఇచ్చారు.

ఎన్నెన్నో ఇబ్బందులు..

తెలుగుదేశం పార్టీ విషయంలో కెసిఆర్ ఎలా వ్యవహరించారో తెలియంది కాదు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని సర్వనాశనం చేశారు. చివరకు ఏపీలో టిడిపి ప్రతిపక్షంలో ఉంటే జగన్తో చేతులు కలిపి మరింత ఇబ్బందులు పాలు చేసేలా చేశారు. హరికృష్ణ చనిపోయినప్పుడు పొత్తుల గురించి మాట్లాడారని కేటీఆర్ ఆరోపించారు. డేటా చోరీ పేరుతో టిడిపి యాప్ పై భయంకరమైన కుట్రలు చేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలో తెలంగాణలో నిరసనలు వద్దని చెప్పారు కేటీఆర్. ఆ సమయంలో కేటీఆర్ వ్యవహరించిన తీరు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఇప్పటికీ గుర్తు. అయినా సరే అదే కేటీఆర్ విషయంలో లోకేష్ మాత్రం భిన్నంగా స్పందించారు. చాలా హుందాగా వ్యవహరించారు.

# ఏపీలో 'వైసీపీ' సంచలనం.. ఇలా చేస్తుందనుకోలేదు

అమరావతి, ఏపీలో  స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహాలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి అనంతరం రాష్ట్రంలో స్థానిక సంస్థల సందడి ప్రారంభం కానుంది. తొలుత మున్సిపాలిటీ, తరువాత పంచాయతీలు, అటు తర్వాత ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయా శాఖలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించాలని లేఖలు కూడా రాశారు. అయితే మరోవైపు జనగణన పూర్తయిన తర్వాత మాత్రమే స్థానిక ఎన్నికలు సాధ్యమన్న వార్తలు వస్తున్నాయి. కానీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ మాత్రం షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారు. 80% స్థానిక సంస్థలు వైసీపీ చేతుల్లో ఉండడంతో వీలైనంత త్వరగా.. వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నిర్ణయానికి వచ్చింది. అయితే ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగేవి. ఈసారి మాత్రం ఈవీఎంల ద్వారా నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

అనేక రకాల అభ్యంతరాలు..

సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై అనేక రకాల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈవీఎంలను మేనేజ్ చేసి బిజెపి దాని మిత్రపక్షాలు అధికారంలోకి వస్తున్నాయన్న అనుమానాలు ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సైతం బ్యాలెట్ పత్రాల ద్వారా మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్న విషయాన్ని ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికలను సైతం ఈవీఎంల ద్వారా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించడం సంచలనం సృష్టిస్తోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ కమిషనర్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీతో సమావేశం అయ్యారు. ఈవీఎంల వినియోగంపై చర్చించారు. ఈవీఎంలతో ఎన్నిక అనేది కష్ట సాధ్యమని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



సాధ్యమేనా?

రాష్ట్రంలో 1.36 లక్షల వార్డుల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి వార్డుకు ఒక ఈవీఎంను వాడాల్సి ఉంటుంది. స్థానిక సంస్థలు అనేవి విడతల వారీగా నిర్వహిస్తుంటారు. అందుకే ఈ ఎన్నికలకు ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయి అన్న అంశంపై చర్చించారు. ఇతర రాష్ట్రాల నుంచి అద్దెకు తీసుకునేందుకు కూడా ఎంతవరకు అవకాశం ఉంది అనేది ఆరా తీశారు. ఇప్పటివరకు స్థానిక సంస్థల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మాత్రం స్థానిక సంస్థల్లో కూడా ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించేలా ప్రోత్సహిస్తోంది. అయితే ఇప్పటికే మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించారు. ఈ క్రమంలో మన రాష్ట్రంలో కూడా ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి. అయితే పులివెందులలో ఫలితం చూశాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన అభిప్రాయం వ్యక్తం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే రిపీట్ అవుతుందని.. ఒకవేళ ఈవీఎంలు పెడితే దానిని సాకుగా చూపి ఎన్నికలు బహిష్కరించే అవకాశం ఉంది.

# సినిమాల విషయంలో పవన్ వ్యూహం అదేనా ?

అమరావతి,పవన్ యాక్టర్ కం పొలిటీషియన్. ఆయన వెండి తెర మీద పవర్ స్టార్. పొలిటికల్ తెర మీద పవర్ ఫుల్ స్టార్. ఇక ఆయన పదేళ్ళ రాజకీయం తరువాత ఏపీకి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. కీలక శాఖలనే ఆయన చూస్తున్నారు. అయితే ఆయన హీరోగా సినిమాల్లో కనిపించి అలరిస్తారా అన్న చర్చ అయితే ఉంది. పవన్ తాను గతంలో కమిట్ అయిన సినిమాలకు ఈ మధ్యనే పూర్తి చేశారు. కొత్తగా సినిమాలకు ఓకే చెబుతారా లేదా అన్న సందేహాలు ఒక వైపు ఉండగానే ఆయన వీర మల్లు విషయంలో అధికార దుర్వినియోగం చేశారు అన్న దాని మీద ఒక మాజీ ఐఏఎస్ అధికారి కోర్టుకు వెళ్ళారు. దాంతో కోర్టు ఈ సందర్భంగా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది.

సీనియర్ ఎన్టీఆర్ వ్యవహారం :

రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన ఆయన సినిమాలు చేయకూడదని ఎక్కడా లేదని కోర్టు పేర్కొంది. ఇప్పటికి మూడున్నర దశాబ్దాల క్రితం సీనియర్ ఎన్టీఆర్ విషయంలో కోర్టు తీర్పుని ఉటంకించింది. అప్పట్లో అన్న గారు ఏకంగా సీఎం గా ఉండగానే బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమా షూటింగ్ చేశారు. ఆయన విశ్వామిత్రుడు గెటప్ లోనే అనేక కీలక ఫైళ్ళ మీద సంతకాలు చేసిన ఫోటోలు ఆనాటి పత్రికలలో ప్రముఖంగా ప్రచారం అయినవి ఉన్నాయి. అంతే కాదు షూటింగ్ స్పాట్ వద్దనే కొందరు ఉన్నతాధికారులు కూడా ఉండి ఆయనతో సమాలోచనలు జరిపిన సందర్భాల మీద అప్పట్లో చర్చ సాగింది.

ఆయనతో పోలిస్తే పవన్ కూడా :

సీనియర్ ఎన్టీఆర్ ఉమ్మడి ఏపీకి ఉమ్మడి 23 జిల్లాలకు ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా సినిమా షూటింగులు చేశారు. ఆయనతో పోలిస్తే పవన్ ఉప ముఖ్యమంత్రిగానే ఉన్నారు. అంటే ఒక మంత్రిగానే అన్న మాట. మొత్తం ప్రభుత్వం భారం అయితే ఆయన మీద లేదు దాంతో ఆయన ఒక కంట తన శాఖ పనులు చక్కబెడుతూ మరో వైపు ఖాళీ సమయంలో ఎంచక్కా సినిమాలు చేసుకోవచ్చు అన్న మాట. దానికి న్యాయపరమైన పేచీపూచీలు లేవని కూడా తేలిపోయిన విషయంగా ఉంది. ఆయన ఇష్టం, ఓపిక తీరిక ఇక్కడ ఆలోచించాలి కానీ వేరే విధమైన అడ్డంకులు అయితే లేవనే అంటున్నారు.

పార్టీ కోసమే అంటున్నారు :

పవన్ విషయానికి వస్తే ఆయన చాలా ఓపెన్ గానే చెప్పేస్తున్నారు. తన పార్టీ నడపడానికి సినిమాలు చేసుకోవాల్సిన అవసరం ఉందని. సినిమాల ద్వారా



వచ్చే ఆదాయంతోనే పార్టీని ముందుకు తీసుకుని వెళ్తాను అని. అది అనివార్యం అని. అయితే ఇక్కడ పవన్ సినిమాలు చేయడం వల్ల బహుళ లాభాలు ఉన్నాయి. ఆయన క్రేజ్ అలాగే ఉంటుంది. దాంతో ఆయన పార్టీకి కూడా అది శ్రీరామ రక్షగా ఉంటుంది అదే సమయంలో పార్టీకి కూడా ఒడిదుడుకులు లేకుండా సాగేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే అటు మీటింగులు ఇటు షూటింగుల మధ్య బాలెన్స్ చేసుకోవడమే పవన్ చేయాల్సిన విషయం అని అంటున్నారు.

ఫోకస్ ఉంటుందా :

ఇక్కడ మరో చిక్కు విషయం కూడా ఉంది అని అంటున్నారు. సినిమాలు రాజకీయం రెండూ ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న రంగాలే. అందువల్ల పార్టీ కోసం సినిమాలు ఎంచుకోవచ్చు. కానీ అదే సమయంలో పార్టీకి పూర్తి సమయం కేటాయించి ఫోకస్ సీరియస్ గా పెట్టకపోతే ఎలా అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది. అదే సమయంలో సినిమాల మీద కూడా ఫుల్ ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. లేకపోతే అక్కడ విజయాలు కూడా కష్టం అవుతాయి. ఒక విధంగా చెప్పాలీ అంటే రెండు పడవలలో కాలు అన్నట్లుగా ఉంటుంది. అయితే పవన్ వ్యూహం ప్రకారం చూస్తే 2027 దాకా అంటే మరో రెండేళ్ళ పాటు సినిమాలు వేసి చివరి రెండేళ్ళూ ఎన్నికల కోసం రాజకీయాల కోసం కేటాయిస్తారు అని అంటున్నారు. ఏది ఏమైనా కళాకారులు అంత సులువుగా తమ వృత్తిని వదులుకోలేరు, ప్రజలు కూడా వారిని అలాగే ఎక్కువగా చూస్తూంటారు.

# ఆత్మ ప్రబోధం అని సుదర్శన్ రెడ్డి అంటే.. అదనంగా 19 ఓట్లు ఎన్డీఏకు..



న్యూఢిల్లీ,ఉపరాష్ట్రపతి ఉప ఎన్నికల్లో ఇండియా కూటమికి పెద్దగా ఆశలు లేవు. కాకపోతే ఏకపక్షం కాకుండా పోటీ ఇవ్వాలనేదే ఆ కూటమి అసలు ఉద్దేశం. అందువల్లే రేవంత్ చెప్పిన మాటకు రాహుల్ తల ఊపాడు. ఇండియా కూటమిలో పెద్దలను కూడా ఒప్పించాడు. దీంతో రేవంత్ పరపతి జాతీయస్థాయిలో పెరిగింది. ఇది సహజంగానే గులాబీ పార్టీకి నచ్చదు కాబట్టి ఓటింగ్ కు దూరంగా ఉంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. రాజ్యసభ ప్రకారం నాలుగు ఓట్లు గులాబీ పార్టీకి ఉన్నాయి. కాకపోతే ఓటింగ్ కు దూరంగా ఉండి పరోక్షంగా ఎన్డీఏ కూటమికి సపోర్ట్ చేసింది. మీదికేమో మేము తెలంగాణ ప్రజలకు మాత్రమే సభార్డినేట్ అంటూ గొప్ప గొప్ప మాటలు చెబుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ మరింత ప్రజాస్వామ్య పార్టీగా రూపాంతరం చెందుతోంది.సుదర్శన్ రెడ్డి మీద అమిత్ షా చేసిన ఆరోపణలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో ప్రచారానికి నోచుకున్నాయి. దీనికి తోడు సుదర్శన్ రెడ్డి సల్వాజుడుం మీద తాను ఇచ్చిన తీర్పును మరోసారి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. తద్వారా నక్సలైట్లకు ఇండియా కూటమి పాజిటివ్ అనే సంకేతాన్ని బలంగా తీసుకెళ్లారు. అయితే ఇది కొంతమంది కమ్యూనిస్టులకు.. మరి కొంతమందికి నచ్చవచ్చు గాని.. అంతిమంగా ఓట్లను కురిపించే మంత్రంగా మాత్రం మారలేకపోయింది. అటు రాజ్యసభలో.. ఇటు పార్లమెంట్లో ఎన్డీఏకు బలం ఉంది కాబట్టి రాధాకృష్ణన్ గెలుపు నల్లేరు మీద నడక అయింది. కానీ ఇక్కడే ఇండియా కూటమి పప్పులో కాలు వేసింది. రాధాకృష్ణన్ గెలుపు తర్వాత.. లెక్కించిన ఓట్లలో ఈ విషయం బయటపడింది.

ఆత్మ ప్రబోధానుసారం అని అంటే..

వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రచారంలో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో ప్రధానమైనది ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని ఓటర్లకు ఆయన ఇచ్చిన పిలుపు.. ఆ పిలుపు ఆయన విజయానికి కాకుండా ఎన్ డి ఏ అభ్యర్థి బలాన్ని మరింత పెంచింది. రాధాకృష్ణన్ కు 19 ఓట్లు అదనంగా పడ్డాయట. అంతేకాదు 15 ఓట్లు చెల్ల లేదట. ఇదే విషయాన్ని ఓట్ల లెక్కింపు తర్వాత బయటపెట్టారు. వాస్తవానికి పార్లమెంట్, రాజ్యసభ కలిపి సభ్యులకు మొత్తం 786 ఓట్లు ఉన్నాయి. ఇందులో భారత రాష్ట్ర సమితి ఓటింగ్లో పాల్గొనేది కాబట్టి.. 782 మంది అభ్యర్థులు మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారు. నిబంధనల ప్రకారం 394 ఓట్లు వచ్చిన వారు గెలిచినట్టు లెక్క.. ఇప్పటికే ఎన్డీఏకు 425.. ఇండియాకుటమికి 324 మంది సభ్యులు ఉన్నారు. కానీ లెక్కింపు తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి అదనంగా 19 ఓట్లు వచ్చాయి. దారుణమైన విషయం ఏంటంటే 15 ఓట్లు చెల్లలేదు. దీనినిబట్టి ఇండియా కూటమి ఆత్మ ప్రబోధానుసారం ఆత్మ విమర్శ చేసుకోవాలి. లేకపోతే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది.

# హరీష్ రావు లేని లోటు సుస్పష్టం...

హైదరాబాద్, హైదరాబాదులో, హైదరాబాద్ తర్వాత అంతటి పేరు ఉన్న వరంగల్లో టిమ్స్ లు కనిపిస్తున్నాయి. అవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. సమస్త తెలంగాణ ఆరోగ్యానికి సంజీవనిలు. కార్పొరేట్ వైద్యం అనేది తెలియని పేదలకు మెండైన భరోసా ఇచ్చే ఆరోగ్య ఆలయాలు. వాస్తవానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. అవి ఇప్పటికే ప్రారంభమయ్యేవి.. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేవి. ప్రభుత్వం మారింది. నాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంతో గొప్ప ఆశయంతో సంకల్పించిన టిమ్స్ లు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. ఆ పనులు కొనసాగుతాయా? పూర్తవుతాయా? అనే ప్రశ్నలకు ప్రస్తుత ప్రభుత్వం నుంచి సమాధానం లేదు.

గొప్ప నాయకుడు

హరీష్ రావు సిద్దిపేట రూపురేఖలు మార్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణకు సరికొత్త దశ దిశ చూపించారు. ఆరోగ్యశాఖను తీసుకున్న తర్వాత అందులో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రతి జిల్లాలోని ప్రధాన ఆసుపత్రికి సిటీ స్కాన్ వంటి యంత్రాలను సమకూర్చారు. అప్పట్లో సిటి స్కాన్ కోసం వెళ్లాలంటే ఎంజీఎం లేదా హైదరాబాద్ మాత్రమే దిక్కు. ఎక్కడో మారుమూల ఖమ్మం జిల్లాలో కూడా సిటీ స్కాన్ యంత్రాలను అదికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించిన ఘనత ముమ్మాటికి హరీష్ రావుది. టీ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు హరీష్ రావు మానస పుత్రిక లాంటిది. దానిద్వారా మధుమేహం నుంచి మొదలు పెడితే థైరాయిడ్ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఫలితాలు చెబుతున్నారు. తద్వారా రోగులకు సత్వరంగా చికిత్స అంది.. మందులు కూడా లభిస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం హరీష్ రావు మీద కక్షతో టీ డయాగ్నస్టిక్స్ సేవలలో కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం పనిచేయలేదు. కనీసం దానికి మరమ్మతులు చేయించాలని కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దారుణమని రోగులు వాపోతున్నారు.

ఆ భరోసా హరీష్ రావు కల్పించింది

హరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎల్ వో సీ లు విపరీతంగా ఇచ్చేవారు. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రాణం కూడా పోకూడదని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని దీని కోసమే ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో నిమ్స్ ఆస్పత్రిలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పేషంట్లకు పడకలు దొరికేవి. అర్ధరాత్రి ఏ సమయానికి ఫోన్ చేసినా సరే ఆయన సిబ్బంది అందుబాటులో ఉండేవాళ్ళు. దగ్గరుండి బెడ్లు ఏర్పాటు చేయించి.. సత్వర చికిత్స అందించేవారు. ముఖ్యంగా కాలేయం ఇతర సంబంధ



వ్యాధులతో బాధపడే వారి కోసం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారంటే అది ముమ్మాటికి హరీష్ రావు చొరవనే. ఇక సీఎంఆర్ఎఫ్ విషయంలో అయితే హరీష్ రావు చరిత్ర సృష్టించారు అని చెప్పుకోవాలి. తన సిద్దిపేట నియోజకవర్గ మాత్రమే కాకుండా తెలంగాణలో అన్ని ప్రాంతాల వారికి కొన్ని సందర్భాల్లో తన పరిధి దాటి మరి సహాయం చేసేవారు. అందువల్లే ఆయనను దేవుడు అని కొనియాడుతుంటారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండిలో స్వామి అనే వ్యక్తి కాలేయ సంబంధ వ్యాధితో మంచానపడ్డాడు. ఆర్థికంగా కుటుంబం కూడా చితికిపోయింది. ఏం చేయాలో తెలియదు.. ఈ క్రమంలో తనకు తెలిసిన వారి ద్వారా ఆయన కార్యాలయాన్ని సంప్రదించారు. హరీష్ రావు వ్యక్తిగత కార్యదర్శి బీసగోని సిద్ధార్థ ఆ పేషంట్ వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిమ్స్ లోకి పంపించారు. దాదాపు అక్కడ 20 రోజుల పాటు అతడు చికిత్స పొందాడు. ఆ తర్వాత కోలుకున్నాడు. ఇప్పుడు స్వామి తన పనులు తాను చేసుకుంటున్నాడు. అంతేకాదు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నాడు. ఇలాంటివి చెప్పుకుంటూ పోతే ఆరోగ్య శాఖ మాజీ మంత్రి ఘనతలు కోకొల్లలు.

హరీష్ రావుది శిఖర స్థాయి

రాజకీయ స్వార్థం కోసం.. ఇంకా ఇతర లక్ష్యాల కోసం కొంతమంది హరీష్ రావును విమర్శిస్తూ ఉండవచ్చు. పైశాచిక ఆనందం పొందుతూ ఉండవచ్చు. కానీ పార్టీతో సంబంధం లేకుండా.. వ్యక్తులతో సంబంధం లేకుండా హరీష్ రావును అభిమానిస్తారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లిన సిద్దిపేట ప్రజల మాదిరిగానే ఆయనను ఆదరిస్తారు. ఒక నాయకుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే కచ్చితంగా అతడు చేసిన మంచి పనులే దీనికి కారణం. ఇలాంటి పనులు హరీష్ రావు చాలా చేశారు. హార్డ్ వర్కింగ్ మినిస్టర్ గా పేరుపొందారు.. ఈ సువిశాల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మంత్రులయ్యారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. కానీ కొందరు మాత్రమే వాటికి వన్నె తీసుకొచ్చారు.

# భారత పొరుగు దేశాలపై అంతర్జాతీయ కుట్ర ?



న్యూఢిల్లీ,భారత పొరుగు దేశాల్లో జరుగుతున్న అలజడులు చూస్తే.. ఒక దాని తర్వాత ఒకటి చాలా ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయని ఎవరికైనా అనిపిస్తుంది. మొదట శ్రీలంక.. తర్వాత బంగ్లాదేశ్.. ఇప్పుడు నేపాల్.. పాకిస్తాన్ లోనూ అలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉమ్రాన్ ఖాన్ ను జైల్లో పెట్టిన దగ్గర నుంచి పాకిస్తాన్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. సైన్యాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల్ని అణిచివేస్తున్నారు కానీ .. పాకిస్తాన్ పరిస్థితి కూడా నిప్పుల మీద దుప్పటి కప్పినట్లుగానే ఉంది. ఇలా ఒకొకటిగా ఎందుకు రాజకీయంగా అనిశ్చితంగా మారుతున్నాయి ? వీటి వెనుక ఉన్న అంతర్జాతీయ కుట్ర ఏమిటి ?

నేపాల్ అల్లర్ల వెనుక చైనా శక్తులు ఉన్నాయా ?

నేపాల్ యువత పూర్తిగా కట్టు తప్పిపోయారు. సైకోలుగా మారిపోయారు. నేపాల్ ప్రధాని రాజీనామా చేసినా ఊరుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా దాడులు చేస్తున్నారు. ఓ మాజీ ప్రధాని భార్యను సజీవదహనం చేశారంటే.. అది ఖచ్చితంగా యువత ఆగ్రహం కాదు.. అంతకు మించిన అరాచకాలు, అల్లర్ల చోదక శక్తి ఏదో ఉంటుంది. సహజంగా నేపాల్.. చైనా గుప్పిట్లో ఉంటుంది. ఇటీవల ఒక్క టిక్ టాక్ తప్ప అన్ని సోషల్ మీడియాను నేపాల్ లో బ్యాన్ చేశారు. ఆ తర్వాతే అల్లర్లు ప్రారంభమయ్యాయి. అప్పటికే అవినీతిపై ప్రజల్లో ఆగ్రహం ఉంది. అది బట్టబయలు అయింది.

శ్రీలంక దుస్థితికి చైనానే కారణం !

శ్రీలంకలో పరిస్థితికి ప్రత్యక్షంగా..పరోక్షంగా చైనానే కారణం. శ్రీలంక రాజకీయనాయకులు చైనా నాయకత్వంతో సన్నిహితంగా ఉండి.. విపరీతంగా అప్పులు చేశారు. తిరిగి చెల్లించలేకపోయారు. అదే సమయంలో శ్రీలంక మౌలిక సదుపాయాలు, కీలక పోర్టుల్లో చైనా పెట్టుబడులను తీసుకున్నారు. ఫలితంగా నియంత్రణ కోల్పోయే పరిస్థితికి వచ్చారు. చివరికి అది శ్రీలంక ప్రజలకు కనీస అవసరాలు తీరకుండా చేసింది. దాంతో ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది.

బంగ్లాదేశ్ దుస్థితి వెనుక అమెరికా ఉందని ఆరోపణలు !

అమెరికాకు సెయింట్ మార్టిన్స్ దీవిని ఇచ్చేసి ఉంటే బంగ్లాదేశ్ లో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావని భారతదేశానికి పారిపోయి వచ్చిన షేక్ హసీనా చెప్పారు. ఆ మార్టిన్స్ దీవి బంగ్లాదేశ్ ది. ఆ దీవి కోసం అమెరికా కుట్రలు చేసిందని హసీనా ఆరోపణ. హసీనాను తరిమేసి అధ్యక్ష పదవి చేపట్టిన యూఎస్ .. అమెరికాతో టచ్ లో ఉండేవారు. ఆయనను ముందు పెట్టి ఇదంతా చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఆసియాలోని ఇతర దేశాల్లోనూ అలజడి

జపాన్ ప్రధానులు ఐదేళ్లలో ముగ్గురు మారారు. ఆ దేశంపై అమెరికా పదిహేను శాతం సుంకం విధించడమే కారణం. థాయిలాండ్, కంబోడియా మధ్య యుద్ధం జరిగి ఆగిపోయింది. పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్ సంగతి చెప్పాల్సిన పని లేదు. మొత్తం ఆసియాలోనే అలజడి రేపే అంతర్జాతీయ కుట్రలు జరుగుతున్నాయన్న అనుమానాలు బలంగాఉన్నాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com